క్లుప్తంగా

బీఆర్ఎస్ కార్యాలయం ప్రారంభం



వేల్పూర్: మండలంలోని వాడిలో బీఆర్ఎస్ కార్యాలయాన్ని పార్టీ మండల అధ్యక్షుడు జైడి నాగధర్‌రెడ్డి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో బాల్కొండ నియోజకవర్గంలో మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డిని భారీమెజార్టీతో గెలిపించేందుకు కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలన్నారు. కార్యక్రమంలో ఆర్టీఏ సభ్యుడు రేగుల్ల రాములు, ఏఎంసీ వైస్ చైర్మన్ నల్ల రమేశ్, సర్పంచ్ గోపుమహేశ్, మాజీ సర్పంచ్ బొల్లి రాజేశ్వర్, ఎంపీటీసీ శ్రీనివాస్, నవీన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

స్వామినాథన్‌కు నివాళులు



ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని రైతు సంఘం కార్యాలయంలో మంగళవారం జిల్లా కమిటీ సభ్యులు ఎంఎస్ స్వామినాథన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రైతుసంఘం జిల్లా కార్యదర్శి పల్లపు వెంకటేశ్ మాట్లాడుతూ వ్యవసాయరంగానికి, ఆహార భద్రతకు స్వామినాథన్ చేసిన విశిష్ట సేవలను గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు భూమన్న, సిద్దల నాగరాజు, కుల్దీప్, రవి, రాజన్న పాల్గొన్నారు.

ధర్మసమాజ్ పార్టీ నాయకుల సంబురాలు



ఆర్మూర్‌టౌన్: ధర్మసమాజ్‌పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా చెరుకు ప్రేమ్‌కుమార్ పేరును ప్రకటించడంతో పట్టణంలోని అంబేడ్కర్ చౌరస్తాలో నాయకులు మంగళవారం సంబురాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ప్రేమ్‌కుమార్ మాట్లాడుతూ.. బీసీ, ఎస్సీ, ఎస్టీలు 90శాతం మంది అణగారిన వర్గాల తరుపున ఎన్నికల్లో పాల్గొంటున్న ఏకైన పార్టీ ధర్మాసమాజ్ పార్టీ అనిఅన్నారు. ధర్మసమాజ్ పార్టీకి కేటాయించిన టార్చ్‌లైట్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వివిధ మండల బాధ్యులు శ్రీనివాస్, శ్యామ్, నవీన్, కాన్షీరాం, దినకర్, కార్యాకర్తలు పాల్గొన్నారు.

క్రీడా ప్రాంగణం చదును



సాక్షి ఎఫెక్ట్..

బాల్కొండ: మండల కేంద్రంలోని క్రీడాప్రాంగణ స్థలం వివాదంలో ఉండటం పై గత ఆదివారం సాక్షి దినపత్రికలో 'క్రీడా ప్రాంగణం కిరికిరి ఎన్నాళ్లు' శీర్షికన కథనం ప్రచురించింది. దీనిపై స్పందించిన అధికారులు మంగళవారం క్రీడా ప్రాంగణం స్థలాన్ని చదును చేయడాన్ని ప్రారంభించారు. వేగంగా పనులు పూర్తి చేసి క్రీడాప్రాంగణం ఏర్పాటుచేస్తామని ఈవో రజనీకాంత్‌రెడ్డి తెలిపారు. క్రీడాప్రాంగణం ఏర్పాటు కావడంపై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

బీజేపీలో యువకుల చేరిక



ఎడపల్లి(బోధన్): ఎడపల్లి మండలంలోని ఠానాకలాన్‌లో కాంగ్రెస్, బీఆర్ఎస్‌కు చెందిన యువకులు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మేడపాటి ప్రకాశ్‌రెడ్డి సమక్షంలో బీజేపీలో మంగళవారం చేరారు. వారికి ప్రకాశ్‌రెడ్డి కండువాలు కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో కోలా ఇంద్రకరణ్, బీజేవైఎం అసెంబ్లీ కో కన్వీనర్ సూర కిరణ్, కిసాన్‌మోర్చా గుండా శ్రీనివాస్, బీజేవైఎం మండల ఉపాధ్యక్షుడు పార్మల్ భారత్, సాయి కిరణ్ పాల్గొన్నారు.

నేడు ఉచిత కంటి వైద్యశిబిరం

బోధన్: రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం తాలూకా శాఖ అధ్వర్యంలో బుధవారం పట్టణంలోని తహసీల్ కార్యాలయంని సంఘ భవనంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించనున్నారు. ఉదయం 10.30 నుంచి సాయంత్రం 4 వరకు శిబిరం కొనసాగనుంది. నిజామాబాద్ నగరంలోని శ్రీనేత్రాలయ ఆస్పత్రి వైద్యులు శిబిరంలో కంటి వైద్య పరీక్షలు చేయనున్నారు. సంఘ సభ్యులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విశ్రాంత ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్ మంగళవారం ఒక ప్రకటనలో కోరారు.

పూజలందుకుంటున్న జగన్మాత

- భక్తిశ్రద్ధలతో నవరాత్రి ఉత్సవాలు
- మండపాల్లో కుంకుమార్చనలు, విశేష పూజలు



మోస్రాలో పూజలు చేస్తున్న భక్తులు



ఆర్మూర్‌లో కుంకుమార్చన చేస్తున్న మహిళలు

సాక్షి నెట్‌వర్క్ : దేవి నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. అమ్మవారి మండపాల్లో మంగళవారం కుంకుమార్చనలు, ప్రత్యేక పూజలు, అన్నదానం కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. మోస్రా మండల కేంద్రంలోని ఏకపంచశతు 51శక్తి పీఠాల దుర్గామాతను స్పీకర్ పోచారం శ్రీనివాస రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయనవెంట బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి సురేందర్‌రెడ్డి, ఎంపీపీ పిట్ల ఉమాశ్రీరాములు, పార్టీ మండల అధ్యక్షుడు హనుమంత్‌రెడ్డి, సర్పంచ్ సుమలతారామ్‌రెడ్డి ఉన్నారు. ఆర్మూర్‌పట్టణంలోని లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో నవరాత్రి ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. ఆలయ పురోహితుడు వెంకయ్య ఆధ్వర్యంలో కుంకుమార్చన చేశారు. నిర్వాహకులు భరత్, సాయి, పవన్, సందీప్, గోపి తదితరులు పాల్గొన్నారు. నవనాథ సిద్దులగుట్టపైకి చేపూర్ గ్రామానికి చెందిన సుమారు 200 మంది దుర్గామాత భక్తులు అమ్మవారి పల్లకీని తీసుకొచ్చారు. వారికి ఆలయ కమిటీ సభ్యులు స్వాగతం పలికారు. బి సుమన్, పీసీ గంగారెడ్డి, బోపిడే గంగాకిషన్, మీనాచందు, నక్కల లక్ష్మణ్, కొడిగెల మల్లయ్య, చిన్నారెడ్డి, అయ్యప్పశ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఆలూర్‌లోని దుర్గామాత మండపంలో బీజేపీ ఆర్మూర్ నియోజకవర్గ నాయకుడు పైడి రాకేశ్‌రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ విజయ భారతితో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. వారివెంట పార్టీ ఆలూర్ మండల అధ్యక్షుడు గిరీష్, నాయకులు మల్లేశ్, హరీశ్, సుభాష్ తదితరులున్నారు. బాల్కొండ, ముప్కాల్, మెండోరామండలాల పరిధిలోని గ్రామాల్లో శరన్నవరాత్రులు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. మాక్లూర్ మండలం చిక్లీలో దుర్గామాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి కుంకుమార్చన చేశారు. బోధన్ మండలంలోని భవానీపేట్‌లో ఎంపీఆర్ ఫౌండేషన్ చైర్మన్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మేడపాటి ప్రకాశ్‌రెడ్డి దంపతులు అమ్మవారికి పూజలు చేశారు. ఫౌండేషన్ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు. సాలూరా మండల కేంద్రంలో సార్వజనిక్ దుర్గామాత ఉత్సవ కమిటీ అధ్వర్యంలో అన్నదానం చేశారు.



అన్నదానం చేస్తున్న ప్రకాశ్‌రెడ్డి దంపతులు



ఆలూర్‌లో బీజేపీ నాయకుడు పైడి రాకేశ్‌రెడ్డి..



ముప్కాల్ మండల కేంద్రంలో..



సిద్ధులగుట్టపైకి వస్తున్న అమ్మవారి పల్లకి

బీఆర్ఎస్‌ను మళ్లీ ఆశీర్వదించండి



అభివాదం చేస్తున్న ఆశన్నగారి జీవన్‌రెడ్డి

నందిపేట్(ఆర్మూర్): తెలంగాణ అభివృద్ధి, సంక్షేమం కోసం పాటుపడిన బీఆర్ఎస్‌ను మళ్లీ ఆశీర్వదించాలని ఆర్మూర్ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డి కోరారు. 'నమస్తే నవనాథపురం' కార్యక్రమంలో భాగంగా నందిపేట మండలంలోని వెల్మల్‌లో మంగళవారం 'ప్రజాఆశీర్వాద యాత్ర' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా జీవన్‌రెడ్డి గ్రామంలోని వీధుల్లో తిరుగుతూ గ్రామస్తుల సమస్యలను అడిగితెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రానికి పెద్ద దిక్కు కేసీఆర్ అని అన్నారు. కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలతో ప్రతి ఇంటా సంబురం నెలకొందన్నారు. కేసీఆర్ ఇప్పుడు ఇస్తున్న పథకాలను గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. తప్పుడు హామిలిస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. కేసీఆర్ ఆశీర్వాదంతో ఆర్మూర్ నియోజకవర్గంలో వేలకోట్ల రూపాయలతో అభివృద్ధి చేశానని పేర్కొన్నారు. బీఆర్ఎస్ మేనిఫెస్టో తెలంగాణ భవితకు సోపానమన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ మచ్చర్ల సాయమ్మగంగారాం, వైస్‌ఎంపీపీ దేవేందర్, పార్టీ మండల అధ్యక్షుడు మచ్చర్ల సాగర్, ఉపసర్పంచ్ ముప్పెడ నారాయణ, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జిల్లా న్యాయమూర్తిని కలిసిన ఆర్మూర్ ఏపీపీ



ఆర్మూర్‌టౌన్: ఆర్మూర్ అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఖాందేష్ శ్రీనివాస్ మంగళవారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి కుంచాల సునీతను మార్యాద పూర్వకంగా కలిశారు. శ్రీనివాస్ ఇటీవల ఆర్మూర్ అసిస్టెంట్ సెషన్స్ జడ్జి కోర్టు అడిషనల్ పబ్లిక్‌ప్రాసిక్యూటర్‌గా నియమితులయ్యారు. కార్యక్రమంలో జిల్లా ఉమెన్స్ కోర్టు అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ బంటు వసంత్, న్యాయవాది ఖాందేష్ సంగీత పాల్గొన్నారు.

స్థానికులకే టికెట్ ఇవ్వాలి



సమావేశంలో పాల్గొన్న నాయకులు

కోటగిరి (రుద్రూర్): బాన్సువాడ నియోజక వర్గ కాంగ్రెస్ టికెట్‌ను స్థానికులకు ఇవ్వాలని వివిధ మండలాల పార్టీ అధ్యక్షులు డిమాండ్ చేశారు. బాన్సువాడ నియోజకవర్గం పరిధిలోని ఏడు మండలాల పార్టీ అధ్యక్షులు కోటగిరిలో మంగళవారం సమావేశమయ్యారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. నియోజకవర్గంలోని వ్యక్తికి అవకాశం ఇస్తే పార్టీ అభ్యర్థి గెలుపునకు కృషి చేస్తామన్నారు. ఇతర ప్రాంతాల నాయకులను తీసుకురావొద్దని పార్టీ అధిష్ఠానాన్ని కోరారు. బాన్సువాడ టికెట్ కోసం స్థానికులు 16 మంది దరఖాస్తు చేసుకున్నారని, వారిలో ఒకరికి టికెట్ ఇవ్వాలని అన్నారు. గత 20 ఏళ్లుగా పార్టీకి విశ్వసనీయంగా ఉండటంతోపాటు పార్టీ బలోపేతానికి ఎంతో శ్రమిస్తున్నామని అన్నారు. సమావేశంలో ఆయా మండలాల కాంగ్రెస్ అధ్యక్షులు పుప్పాల శంకర్, కొత్మిర్‌కర్ లక్ష్మణ్, షాహీద్, గణేశ్, శ్రీనివాస్, బి శంకర్, అరుణ్‌కుమార్, సురేశ్‌బాబా, కోటగిరి ఎంపీటీసీ కొట్టం మనోహర్, మాజీ ఎంపీపీ గంగాధర్ దేశాయ్ తదితరులు పాల్గొన్నారు.

చదును చేసేదెన్నడు?



బోధన్‌టౌన్(బోధన్): పట్టణంలోని రెండోవార్డు పరిధిలోగల రోడ్డుపై మొరం కుప్పలు పోసిన బల్దియా సిబ్బంది చదును చేయించడం మరిచిపోయారని స్థానికులు పేర్కొంటున్నారు. రోడ్డు మధ్యలో మొరం ఉండడంతో రాకపోకలకు ఇబ్బందిగా ఉందని, రాత్రివేళ ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని అంటున్నారు. ఇప్పటికైనా బల్దియా అధికారులు స్పందించి మొరాన్ని చదును చేయించాలని కాలనీవాసులు కోరుతున్నారు.

బతుకమ్మ సంబురాల ఏర్పాట్ల పరిశీలన



గ్రౌండ్‌ను పరిశీలిస్తున్న రాజీవ్‌సాగర్, నాయకులు

బోధన్‌టౌన్(బోధన్): ఎమ్మెల్యే షకీల్ ఆధ్వర్యంలో బోధన్‌లో బతుకమ్మ సంబురాలను నిర్వహించనున్న నేపథ్యంలో తెలంగాణ ఫుడ్స్ చైర్మన్ మేడె రాజీవ్‌సాగర్, భారత జాగృతి, బీఆర్ఎస్ నాయకులు మంగళవారం ఏర్పాట్లను పరిశీలించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదనంతోపాటు, నిమజ్జనానికి మైదానంలోని బావిని పరిశీలించారు. సంబురాలకు ఎమ్మెల్సీ కవిత హాజరుకానున్నారని తెలిపారు. వారివెంట బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు రవీందర్‌యాదవ్, జాగృతి జిల్లా అధ్యక్షుడు అవంతిరావు, నియోజకవర్గ కన్వీనర్ హరికృష్ణ, శివాలయం చైర్మన్ బీర్కూర్ శంకర్ తదితరులున్నారు.

పోచారంను భారీ మెజార్టీతో గెలిపించాలి



రుద్రూర్: బాన్సువాడ నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి, అమలు చేసిన సంక్షేమ పథకాలపై ప్రజల్లో విస్తృత ప్రచారం చేసి బీఆర్ఎస్ అభ్యర్థి పోచారం శ్రీనివాస్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని పార్టీ ఇన్‌చార్జి పోచారం సురేందర్‌రెడ్డి కోరారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మంగళవారం ముఖ్య కార్యకర్తలు, నాయకుల సమావేశాన్ని నిర్వహించారు. జడ్పీటీసీ నారోజి గంగారాం, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పత్తి లక్ష్మణ్, రైతుబంధు అధ్యక్షుడు తోట సంగయ్య, అక్కపల్లి నాగేందర్ తదితరులు పాల్గొన్నారు.

అన్ని వర్గాల మేనిఫెస్టో



కమ్మర్‌పల్లి: సీఎం కేసీఆర్ ఇటీవల ప్రకటించిన ఎన్నికల మేనిఫెస్టో అన్ని వర్గాలకు చేరువయ్యేలా ఉందని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రేగుంట దేవేందర్ అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. రూ. వేలకోట్ల నిధులతో బాల్కొండ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసిన మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డిని ప్రజలు భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. నాయకులు కోటపాటి నర్సింహనాయుడు, సర్పంచ్ స్వామి, అజ్మత్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

విషజ్వరాలు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలి

భీమ్‌గల్ : గ్రామాల్లో విషజ్వరాలు ప్రబలకుండా అధికారులు, ప్రజాప్రతినిధులు అప్రమత్తంగా ఉంటూ తగిన చర్యలు తీసుకోవాలని ఎంపీపీ ఆర్మూర్ మహేశ్ అన్నారు. మండల పరిషత్‌కార్యాలయంలో మంగళవారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సంక్షేమహాస్టల్‌లో వంట గది, పరిసరాలను, నీటి కుళాయిలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని వార్డెన్లకు సూచించారు. మొక్కలను సంరక్షించడంలో ఫారెస్ట్ అధికారులు విఫలమవుతున్నారని పలువురు ప్రజాప్రతినిధులు అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకొని హరితహారం కార్యక్రమం ద్వారా మొక్కలు పెంచడానికి కృషి చేస్తే, అటవీ ప్రాంతంలో చెట్లు నరికివేతకు గురవుతున్నా పట్టించుకోవడం లేదని విమర్శించారు.

కొనసాగుతున్న కార్మికుల దీక్షలు

బోధన్: బకాయివేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ పట్టణంలోని ఎన్డీఎస్ఎల్ ఫ్యాక్టరీ ప్రధాన గేటు ఎదుట కార్మికులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు మంగళవారం 74వ రోజుకు చేరాయి. కార్మికులు వికారుద్దీన్, బషీర్ దీక్షలో కూర్చున్నారు. ఈ సందర్భంగా కార్మికనాయకులు మాట్లాడుతూ.. షుగర్‌ఫ్యాక్టరీ మూతపడి తొమ్మిదేళ్లు పూర్తి కావొస్తున్నా ప్రైవేట్ యాజమాన్యం తమ బకాయి వేతనాలు చెల్లించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ఫ్యాక్టరీలో 49 శాతం వాటా ఉన్న ప్రభుత్వమైన స్పందించి బకాయి వేతనాలు చెల్లించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

బీఎస్‌పీ పదాధికారుల సమావేశం



నందిపేట్(ఆర్మూర్): నందిపేట మండల కేంద్రంలో మంగళవారం బీఎస్‌పీ ఆర్మూర్ నియోజకవర్గ పదాధికారుల సమావేశం నిర్వహించారు. పార్టీ ఎన్నికల ప్రచారం, ఇంటిఇంటికి బీఎస్‌పీ, ప్రగతి భవన్‌కు ఆర్ఎస్‌పీ, ఎన్నికలకు సిద్ధం అవుతూ ప్రతిబూత్ కార్యకర్తలతో సమావేశాలతోపాటు ఇతర అంశాలపై చర్చించారు. సమావేశంలో బీఎస్‌పీ జిల్లా ఇన్‌చార్జి గంగాధర్ గైని, అసెంబ్లీ ఇన్‌చార్జి కొమొరే సుధాకర్, అసెంబ్లీ అధ్యక్షుడు గండికోట రాజన్న, ఉపాధ్యక్షుడు సుంకరి నాగరాజ్, టౌన్ అధ్యక్షుడు బి రవి, బి సురేశ్, రాజేశ్వర్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

మేం వస్తే తరుగులేకుండా ధాన్యం కొనుగోలు

- బీజేపీ ఎంపీ అర్వింద్



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ అర్వింద్

మోర్తాడ్(బాల్కొండ): బీజేపీ అధికారంలోకి వస్తే తరుగులేకుండా ధాన్యం కొనుగోలు చేసేందుకు చర్యలు తీసుకుంటామని ఎంపీ అర్వింద్ అన్నారు. మోర్తాడ్‌లో మంగళవారం నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తరువాత ధాన్యం కొనుగోళ్లలో తరుగు పేరుతో రైతులను ముంచిందని ఆరోపించారు. తరుగు దోపిడీలో అధికార పార్టీ ప్రజాప్రతినిధులకు వాటా ఉండటంతో ఈ తతంగాన్ని చూసీ చూడనట్లు వ్యవహరించారని అన్నారు. బాల్కొండ నియోజకవర్గంలో మంత్రి ప్రశాంత్‌రెడ్డి అవినీతి, అక్రమాలు పెరిగిపోయాయని విమర్శించారు. కమీషన్ల కోసం చెక్‌డ్యాంలు ఇతర నిర్మాణాలను చేపట్టి నాణ్యతలేని పనులు చేశారన్నారు. చెక్‌డ్యాంలు కొట్టుకుపోయి రైతులు నష్టపోతే పరిహారం ఇప్పించలేదన్నారు. గంజాయి విక్రయాలకు నియోజకవర్గాన్ని అడ్డాగా మార్చారని ఆరోపించారు. తాను ఎంపీగా గెలిచిన తరువాతనే పసుపు ఎగుమతులు పెరిగి పంటకు ఎక్కువ ధర లభించిందని పేర్కొన్నారు. ఐదేళ్లపాటు ఎంపీగా ఉన్న కల్వకుంట్ల కవిత రైతులకు ఎలాంటి ప్రయోజనాలు చేయలేదన్నారు. బట్టాపూర్ క్వారీ నుంచి కంకర తీయడానికి 9,280 క్యూబిక్ మీటర్లకు అనుమతి తీసుకుని 12లక్షల క్యూబిక్ మీటర్ల కంకరను అక్రమంగా తీశారని అన్నారు. దీనివల్ల ప్రభుత్వానికి రూ.2,500ల కోట్ల నష్టం వాటిల్లిందని, ఆ మొత్తాన్ని మంత్రి తన జేబులో వేసుకున్నారని ఆరోపించారు. పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ మల్లికార్జున్‌రెడ్డి, నాయకులు పుప్పాల నరేశ్, నిమ్మల శ్రీనివాస్, మల్కన్నగారి మోహన్, పద్మ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పాలన అవినీతిమయం

- మాజీ మంత్రి సుదర్శన్‌రెడ్డి



కాంగ్రెస్‌లో చేరిన యువకులతో సుదర్శన్‌రెడ్డి

రెంజల్(బోధన్): తొమ్మిదేళ్ల బీఆర్ఎస్ పాలన అవినీతిమయంగా సాగిందని, కాంగ్రెస్ అధికారంలోకి రాగానే వడ్డీతో సహా అవినీతి సొమ్మును వసూలు చేస్తామని మాజీ మంత్రి సుదర్శన్‌రెడ్డి అన్నారు. మండలంలోని సాటాపూర్‌లో మంగళవారం నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. నీళ్లు, నియామకాలు, నిధుల పేరుతో కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో బీఆర్ఎస్ మంత్రులు, ఎమ్మెల్యేలు, నాయకులు మాత్రమే లాభపడ్డారని విమర్శించారు. పేదలకు అందించే సంక్షేమ పథకాల్లోనూ కమీషన్‌లు తీసుకున్నారని, నీకింత.. నాకెంత అన్నట్లు వసూలు చేశారని ఆరోపించారు.

భారీగా చేరికలు

పలు గ్రామాలకు చెందిన యువకులు సుదర్శన్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. వీరన్నగుట్టకు చెందిన 150 మంది, సాగాపూర్‌కు చెందిన 100, పేపర్‌మిల్‌కు చెందిన 50 మంది, బోర్గాంకు చెందిన 50 మంది బీఆర్ఎస్, బీజేపీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరగా వారికి సుదర్శన్‌రెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో నాయకులు మొబీన్‌ఖాన్, జావీద్, శంకర్‌గౌడ్, ధనుంజయ్, నితిన్, నాగభూషణంరెడ్డి, సాయారెడ్డి, బుడ్డు, యాసాడం భూమయ్య, రాజు, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

బోధన్‌లో గడపగడపకు..

బోధన్‌టౌన్(బోధన్): బోధన్ పట్టణంలోని 6, 14 వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు గడప–గడపకు ఆరు గ్యారెంటీ పథకాల ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పాషా మోయినొద్దీన్, వర్కింగ్ ప్రెసిడెంట్ హరికాంత్‌చారి, నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, జహీర్, రిజ్వాన్, బడు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి భరోసా



నగదు అందజేస్తున్న జీడబ్ల్యూఏసీ సభ్యులు

మోర్తాడ్: మండలంలోని సుంకెట్‌కు చెందిన ఆకుల బాలకిషన్ విద్యుత్‌షాక్‌తో మృతి చెందగా, బాధిత కుటుంబానికి గల్ఫ్‌కార్మికుల అవగాహన వేదిక(జీడబ్ల్యూఏసీ) సౌదీ శాఖ అండగా నిలిచింది. బాధిత కుటుంబానికి జీడబ్ల్యూఏసీ వ్యవస్థాపక అధ్యక్షుడు దొనికెన కృష్ణ మంగళవారం రూ.88వేల ఆర్థిక సాయం అందించారు. బాలకిషన్ గతంలో సౌదీలో పని చేసిన సమయంలో తమ సంస్థకు కో–ఆర్డినేటర్‌గా వ్యవహరించారని తెలిపారు. కార్యక్రమంలో సంస్థ సాంస్కృతిక విభాగం ఇన్‌చార్జి, గ్రామ సర్పంచ్ కదారి శ్రీనివాస్, బడుగు లక్ష్మణ్, భూక్యా దేవీలాల్ తదితరులు పాల్గొన్నారు.

కబడ్డీ, వాలీబాల్ జిల్లాజట్లకు ఎంపిక



వరుణ్‌తో ప్రిన్సిపల్ దుర్గారెడ్డి.. వాలీబాల్‌కు ఎంపికైన క్రీడాకారులు

ఆర్మూర్‌టౌన్/బాల్కొండ: ఆర్మూర్ పట్టణంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలకు చెందిన డి వరుణ్ రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ దుర్గారెడ్డి మంగళవారం తెలిపారు. సంగారెడ్డి జిల్లా సదాశివపేటలో ఈ నెల 15 నుంచి 19వ తేదీ వరకు నిర్వహించే రాష్ట్ర స్థాయి పోటీల్లో వరుణ్ పాల్గొంటాడన్నారు. వరుణ్‌ను వైస్ ప్రిన్సిపల్ సంధ్యారాణి, ఉపాధ్యాయులు శ్రీధర్, సురేశ్, రాజేందర్, అర్జున్ అభినందించారు. మెండోరా మండలం పోచంపాడ్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఆకాశ్, మోహిత్ రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికయ్యారని హెచ్‌ఎం మనోహర్ తెలిపారు. ఈ నెల 19 నుంచి 21 వరకు మహబూబ్‌నగర్ జిల్లాలో నిర్వహించే పోటీల్లో పాల్గొంటారని పీఈటీ భూపతి తెలిపారు.

ధాన్యం కొనుగోళ్లకు సిద్ధంగా ఉండాలి



బాల్కొండ: ధాన్యం కొనుగోళ్లకు సంబంధిత అధికారులు సిద్ధంగా ఉండాలని మెండోరా ఎంపీపీ సుకన్య అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులకు ఇబ్బందులు లేకుండా అధికారులు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తారన్నారు. గత సమావేశంలో చేసిన తీర్మానాలపై సమీక్షించారు. సమావేశంలో జెడ్పీటీసీ తలారి గంగాధర్, వైస్ ఎంపీపీ సరస్వతి, కో ఆప్షన్ సభ్యుడు బాబా, తహసీల్దార్ సంతోష్, ఎంపీడీవో శ్రీనివాస్, మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సినిమాలు — తెలుగు/హిందీ/ఇంగ్లిష్



పీవీఆర్ మల్టీప్లెక్స్(ఆర్మూర్)

స్క్రీన్-1 –	రాక్షసకావ్యం (తెలుగు) – 1.45
	నగిలేటి కథ (తెలుగు) – 4.40
	గాడ్ (తెలుగు) – 7.15
	తంతిరాం (తెలుగు) – 10.10
స్క్రీన్-2 –	మ్యాడ్ (తెలుగు) – 1.10, 4.00, 6.50, 9.40
స్క్రీన్-3 –	జవాన్ (తెలుగు) – 11.15, 2.40, 6.05, 9.30
స్క్రీన్-4 –	మధురపూడి గ్రామం (తెలుగు) – 1.00
	చిన్న (తెలుగు) – 3.20, 9.50
	స్కంద (తెలుగు) – 6.20